## ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నారాయణఖేడ్, నవంబర్ 27: నారాయణఖేడ్ మండలం మాద్వార్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు సోమవారం ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరిన జైపాల్, సంజీవులు, నాగయ్య, తుకారాం, విఠల్, జైపాల్, మారుతి, శివయ్య, బాలకృష్ణ, రాజుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.


నారాయణఖేడ్ : బీఆర్ఎస్‌లో చేరుతున్న వారికి కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


కంగ్టి : బోర్గి గ్రామంలో కాంగ్రెస్, బీజేపీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


కంగ్టి : ముకుంద్‌నాయక్‌తండాలో లంబాడీ వేషధారణలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రేయారెడ్డి


నారాయణఖేడ్ : పట్టణంలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి

## ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి

నారాయణఖేడ్, నవంబర్ 27 : ఈ నెల 30న నిర్వహించే పోలింగ్ నేపథ్యంలో రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ప్రశాంత ఎన్నికలకు సహకరించాలని నారాయణఖేడ్ ఎస్ఐ విద్యాచరణ్‌రెడ్డి కోరారు. మంగళవారంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో సాయంత్రం 5 గంటల తర్వాత అభ్యర్థులు, ఆయా పార్టీల కార్యకర్తలు ప్రచారాన్ని నిలిపివేయాలని, లేని పక్షంలో ఎన్నికల నియమావళిని అనుసరించి చర్యలు ఉంటాయన్నారు. మంగళవారం సాయంత్రం 5గంటల నుంచి 144 సెక్షన్ అమలులోకి వస్తుందని ర్యాలీలు, సభలకు అనుమతి ఉండదన్నారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బులు, మద్యంతో పాటు ఇతర ప్రలోభాలకు గురి చేసే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.


అందోల్ : డాకూర్ నుంచి హెలిప్యాడ్‌లో వెళ్తున్న సీఎం కేసీఆర్‌కు బైబై చెబుతు, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న ప్రజలు


అందోల్ : డాకూర్ హెలిప్యాడ్ వద్ద సీఎం కేసీఆర్‌ను చూసేందుకు వచ్చిన ప్రజలు

# బారులు తీరిన జనం


సభకు హాజరైన అశేష జనం

అందోల్ మండలంలోని డాకూర్ గ్రామ శివారులో సోమవారం నిర్వహించిన అందోల్ నియోజకవర్గ ప్రజా ఆశీర్వాద సభకు వచ్చిన సీఎం కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చారు. సమావేశానికి సీఎం కేసీఆర్ హెలిక్యాప్టర్‌లో సభ వద్దకు వచ్చే క్రమంలో హెలిప్యాడ్‌ను చూసేందుకు ప్రజలు వేల సంఖ్యలో తరలివచ్చారు. సమావేశం పూర్తి అయిన అనంతరం సీఎం కేసీఆర్ హెలిప్యాడ్ వద్దకు చేరుకోగానే సభ నుంచి ప్రజలు భారీ ఎత్తున పరుగులు పెడుతూ తరలివచ్చి హెలిప్యాడ్‌లో వెళ్తున్న సీఎం కేసీఆర్‌కు జై కేసీఆర్.. జైజై కేసీఆర్ అంటు బైబై చెబుతూ వారి..వారి సెల్‌ఫోన్లో హెలిప్యాడ్‌ను బంధించారు.

*- మునిపల్లి, రాయికోడ్, వట్‌పల్లి, నవంబర్ 27*

# ముమ్మరంగా బీఆర్ఎస్ ప్రచారం

నారాయణఖేడ్, నవంబర్ 27: నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం ముమ్మరంగా కొనసాగుతున్నది. సోమవారం నారాయణఖేడ్‌లో ఎమ్మెల్యే సతీమణి జయశ్రీరెడ్డి, హన్మంత్‌రావుపేట్‌లో కూతురు శ్రేయారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన ఎన్నికల మ్యానిఫెస్టోను వివరిస్తూ నమూనా ఈవీఎంపై అవగాహన కల్పిస్తూ కారుగుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి భూపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తొమ్మిదేండ్లుగా జరిగిన అభివృద్ధి, కేసీఆర్ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తున్నారు. ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్న భూపాల్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ శ్రేణులు చేపడుతున్న ప్రచారానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తున్నది.


హన్మంత్‌రావుపేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కూతురు శ్రేయారెడ్డి


నాగల్‌గిద్ద : ముక్టాపూర్ తండాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి


సిర్గాపూర్ : సంగం ప్రచార కార్యక్రమంలో మాట్లాడుతున్న శ్రేయారెడ్డి


నారాయణఖేడ్ మున్సిపాలిటీ 2వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


సిర్గాపూర్ : సంగంలో శ్రేయారెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు